




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 212 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి సోమవారం 7 ఏప్రిల్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# కమనీయం...రమణీయం





**భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం...**
**పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి**

- రామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం
- వైభవంగా సీతారాముల కల్యాణం





- సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల, పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్టుగా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సీఎం భోజనం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్



**హైదరాబాద్ పెన్ పవ**రంరాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే... సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ప్రజా ప్రతినిధులు భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఇప్పటికే పలువురు లబ్దిదారుల ఇళ్లల్లో భోజనం చేశారు.ఇదిలా ఉండగా.. కొత్తగూడెం జిల్లా సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సన్నబువ్వ భోజనం చేశారు సీఎం రేవంత్ .ఆదివారం ( ఏప్రిల్ 6 ) శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న సీఎం.. అనంతరం బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బూరం శ్రీనివాసరావు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశారు. లబ్దిదారుని ఇంటిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సహా జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులు భద్రతా చర్యలను పరిశీలించారు. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం... సారపాకలో సన్నబియ్యం భోజనం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఇంటికి భోజనానికి విచ్చేయడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.

## కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే




**హైదరాబాద్ పెన్ పవర్:**కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయపం ైమైన వాటా కోసం కొట్లాడాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జలసౌధలో ఇరిగేషన్ అధికారులు, సీనియర్ అడ్వొకేట్, ఇరిగేషన్ ఆఫీసర్స్, లీగల్ కన్సల్టెంట్ తో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటి నిర్వహించారు. కృష్ణా ట్రిబ్యునల్ లో ప్రభుత్వం తరపున జస్టిస్ వైద్యనాథ్ వాదనలు వినిపించనున్న సంగతి తెలిసిందే. కృష్ణా ట్రిబ్యునల్ ముందు సమర్పించిన వాదనలపై మంత్రికి వివరించారు. అలాగే ఏప్రిల్ 15,16,17న జరిగే

వివరాలు 2లో..

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు... సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
- గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను

వివరాలు 2లో..



## ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..


- వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం
- మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు
- ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**మెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం

వివరాలు 2లో..




## అయోధ్యలో అద్భుతం.. బాల రాముడి నుదిటిని తాకిన సూర్యకిరణాలు



**పెన్ పవర్ డెస్క్:** శ్రీరామ నవమి శుభ సందర్భంగా అయోధ్య రామాలయంలో అద్భుతం చోటుచేసుకుంది. నవమి రోజున బాలరామయ్యకు మధ్యాహ్నం12 గంటలకు అభిషేకం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం12 గంటలకు సూర్యకిరణాలు బాలరాముడి నుదిటిపై నాలుగు నిమిషాల పాటు ప్రసరించాయి. ఈ దివ్యఘట్టాన్ని 'సూర్య తిలకం' అని పిలుస్తారు. ఆలయంలో జరిగిన అద్భుతాన్ని యావత్ దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులు తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది ఆలయ ట్రస్ట్. ఈ దివ్య సంఘటన రాముడి జననాన్ని ప్రతీకగా సూచిస్తుంది. సూర్యకిరణం దేవత నుదిటిపై ప్రకాశింపజేసి వేడుకలకు ఆధ్యాత్మిక ప్రకాశాన్ని జోడించింది.

## పర్యావరణం ప్రమాదంలో పడింది




- కంచ గచ్చిబౌలి భూముల వివాదం... కేటీఆర్ బహిరంగ లేఖ
- కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిరక్షణకు కేటీఆర్ పిలుపు
- ప్రభుత్వం పర్యావరణంపై దాడి చేస్తోందని విమర్శలు
- భూముల అమ్మకం రద్దు చేయాలని డిమాండ్
- హెచ్‌సీయూ తరలింపు బెదిరింపులను ఖండిస్తున్నట్టు వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ విధ్వంసం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 400 ఎకరాలకు సంబంధించిన భూ వివాదం నేపథ్యంలో...

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ కు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుందా? డౌటేనట

వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.

**కేసులతో ఉక్కిరిబిక్కిరి...**

ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదు.

**ఏ మాత్రం తేడా కొడితే...?**

ప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుంది.

**పోటీకి అనర్హత...?**

ఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# కమనీయం.. రమణీయం





**పెన్ పవర్ డెస్క్:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు. కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

# పర్యావరణం ప్రమాదంలో పడింది

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ నేడు తెలంగాణ ప్రజానీకానికి, విద్యార్థి లోకానికి, పర్యావరణవేత్తలకు బహిరంగ లేఖ రాశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆందోళన వెలిబుచ్చారు. దాదాపు 400 ఎకరాల పచ్చని భూమి, వందలాది వృక్ష జాతులు, పక్షులు, జంతువుల ఆవాసం ప్రమాదంలో పడిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక లబ్ధి కోసం పర్యావరణాన్ని నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడవిని కాపాడుకోవడానికి శాంతియుతంగా చేస్తున్న పోరాటానికి కేటీఆర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థులపై నిందలు వేయడం, యూనివర్సిటీని తరలిస్తామని బెదిరించడం ప్రభుత్వ రియల్ ఎస్టేట్ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఎకో పార్క్ పేరుతో ప్రభుత్వం సరికొత్త మోసానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. అడవిని కాపాడాల్సింది పోయి, భూమిని ఆక్రమించడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. నిరసనలు కొనసాగితే హెచ్‌సీయూను వేరే ప్రాంతానికి తరలిస్తామని ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను ఆయన ఖండించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గచ్చిబౌలి, హెచ్‌సీయూలను కాపాడతామని బీఆర్ఎస్ పార్టీ తరపున కేటీఆర్ హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించి, భూముల అమ్మకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

వాదనలపై సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ ఉత్తమ్ కు వివరించారు. కృష్ణా జలాల్లో న్యాయపరమైన వాటా కోసం వాదనలు కొనసాగిస్తామన్నారు.

ఈ సందర్భంగా నిజమైన వాటా దక్కేలా ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని సూచించారు ఉత్తమ్. చట్టపరంగా తెలంగాణ నీటి హక్కులను సాధించాలన్నారు. లీగల్ టీంకు ప్రభుత్వం తరపును ఫుల్ సపోర్ట్ ఉంటుందన్నారు. దశాబ్దాలుగా నీటి కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. అవసరమైతే ట్రిబ్యునల్ ముందు తానే హాజరవుతానన్నారు ఉత్తమ్.

## ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో వైసీపీ నేత అంజాద్ బాషా సోదరుడి అరెస్ట్

వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేశారు. ఆయన కువైట్ వెళ్ళడానికి ప్రయత్నిస్తుండగా ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కడపలో నమోదైన కేసులకు సంబంధించి లుక్ అవుట్ నోటీసులు జారీ కావడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం అహ్మద్ బాషాను కడప పోలీసులకు అప్పగించారు. కడపలోని వినాయకనగర్‌లో స్థలం విషయంలో దాడికి పాల్పడినట్లు అహ్మద్ బాషాపై కేసు నమోదైంది. అంతేకాకుండా కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని దూషించినందుకు కూడా అతడిపై కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, దేశం విడిచి వెళుతుండగా ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అహ్మద్ బాషాను కడపకు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచనున్నారు.

# కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు... సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు. "కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్... ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ.1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ.74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు. ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

ఇతర సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓల నష్టాలు

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్లు (రూ.63 వేల కోట్లు) నష్టపోయారు.

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 774 మిలియన్ డాలర్లు (రూ.6,363 కోట్లు) నష్టపోయారు.

ల్ఫాబెట్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ వరుసగా 4.9 బిలియన్ డాలర్లు (రూ.41 వేల కోట్లు), 4.6 బిలియన్ డాలర్లు (రూ.39 వేల కోట్లు) నష్టపోయారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- మొదటి పేజీ తరువాయి

ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామీ వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

# వైభవంగా గంధ మహోత్సవం

**శ్రీ సీతా రాముల కళ్యాణం ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర**



**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక సాయిబాబా దేవస్థానం లో శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం బాబా వారికి గంధ మహోత్సవం,సీతారాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా జరిగిన గంధ మహోత్సవం ఊరేగింపులో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.బాబా దేవస్థానం నుండి మే ళ తాళాలతో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, సాయి మహిళా బృందం ఊరేగింపుగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు కొప్పరపు కోట వెంకట సత్యనారాయణ నివాస గృహానికి చేరుకొని గంధ మహోత్సవంతో తిరిగి ఊరేగింపుగా దేవస్థానానికి చేరుకున్నారు.అనంతరం బాబా దేవస్థానం వద్ద శ్రీ సీతారాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దేవస్థానం అభివృద్ధికి నా శాయ శక్తుల కృషి చేస్తానని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నూతన కమిటీ చూడాలి అన్నారు. దేవస్థానంలో ధ్యాన మందిరం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అనిల్ శర్మ ,మణికంఠ ,నారాయణ ప్రిన్స్ లు నిర్వహించారు.సీతారాముల కల్యాణానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు కోట వెంకట సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు.గంధ మహోత్సవం ఊరేగింపులో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు బోయెళ్ళ తిరుపతిరెడ్డి, జాతీయ వాసవీ సత్రాల సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు,అధ్యక్ష కార్యదర్శులు కొప్పరపు సత్యాలు,ఓబుల్ రెడ్డి కోశాధికారి ధర్మారావు సంయుక్త కార్యదర్శి కోలిపర్తి మారుతి కుమార్,సంయుక్త కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు,దేవస్థానం కమిటీ పూర్వపు అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం,చప్పరం వాసు,దేవస్థాన కమిటీ కార్యవర్గం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో వైభవంగా ఎమ్మెల్యే బివి జన్మదిన వేడుకలు.



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక సోమప్ప సర్కిల్ నందు సామాజిక వేత్త, తెలుగుదేశం నాయకులు బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పి ఎ సి సభ్యులు,ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి. జయనాగేశ్వర రెడ్డి జన్మదిన వేడుకలను పెద్దత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి, బాణాసంచి కాల్చి పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు అభివృద్ధి ప్రధాత, నిత్యం ప్రజలే దేవుళ్లుగా భావించి, వారి సంక్షేమం కొరకే ప్రజా సేవ చేసుకుంటూ, ప్రజలు మధ్యలో తాను ఒక కుటుంబ సభ్యుడి గా భావించే పి ఎ సి సభ్యులు, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి. జయనాగేశ్వర రెడ్డి జన్మదిన వేడుకలను ఇంత పెద్దఎత్తున సంబరాలు చేసుకుని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎస్ పురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ. కోదండరామస్వామి 40వ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు,గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. శ్రీ.సీతారామ లక్ష్మణ,ఆంజనేయ స్వామీ వార్లను కదిరి బాబురావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు ,కదిరి పార్ధసారధి,సర్పంచ్ షేక్ బుజ్జి, ఉప సర్పంచ్ టి బాబురావు,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,మూరం కాశిరెడ్డి ,ఇరగని చలపతి రావు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు









**హైదరాబాద్ పెన్ పవర్:** గుండెపుడి చైతన్య శర్మ ఈరోజు పెద్దవంగర మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు వెనుకదాసుల వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది పెద్దవంగర మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం రాము ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వి రాంచంద్రయ్య శర్మ గారు బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షురాలు నిమ్మల విజయ శ్రీనివాస్ గారు పిఎసిఎస్ డైరక్టర్ అనపురం రవి మాజీ వార్డు సభ్యులు కోణం రమేష్ ఎదునూరి సమ్మయ్య మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ గ్రామ పార్టీ ఉపాధ్యకుడు మందపురి సతీష్ గ్రామ యూత్ అధ్యక్షకార్యదర్శులు అనపురం రాజు జలగం మల్లేష్ గ్రామ నాయకులు ఎదునూరి లక్ష్మయ్య గద్దల వెంకన్న నివాస్ యూత్ నాయకులు ఎదునూరి మహేష్ కళ్యాణ్ ప్రవీణ్ కృష్ణ ఓరుగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయం సీతారాముల కళ్యాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుక నిర్వహించగా వేద పండితులు నిశాంత్ శర్మ సీతారాముల కల్యాణ వేడుక భక్తులకు వినసొంపుగా వివరిస్తూ కళ్యాణం జరిపించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు శింగిరికొండ మాధవ శంకర్ గుప్త రజిని, బొద్దుల దివాకర్ త్రివేణి చింతల కమలాకర్ రెడ్డి కందికొండ తిరుపతి అప్పల కుమారస్వామి దొడ్డ రవీందర్ గుప్తా, దేవునూరి అంజయ్య గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ వజినేపల్లి వెంకటేశ్వర్లు శారద ఇరుకుల్లా వీర లింగం పిన్న రామనాథం సింగరకొండ వేణుగోపాల్ అనంతుల రామనారాయణ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపేల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్లెల రాజు కార్తీక్ కిరణ్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ గుమస్తా దేశి రాము భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల వారి కళ్యాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నారావు పేట మండలం అమీనాబాద్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని గ్రామంలో శ్రీసీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నలువైపుల నుండి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తరలించి సీతారాముల కళ్యాణ వేడుకలు నిర్వహించారు గ్రామంలోని మామిళ్ళపల్లి నుండి శ్రీ రాముని విగ్రహాన్ని బుర్రి మోహన్ ఉమా దంపతులు, కొత్తపల్లి నుండి సీతాదేవి విగ్రహాన్ని సింగర బోయిన రాజు కోమల దంపతులు, గ్రామంలో ఒకవైపు నుండి లక్ష్మణుని విగ్రహాన్ని కర్దూరి రాజు కోమల దంపతులు మరొక వైపు నుండి శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని కలకోటి వీరభద్రయ్య రాధిక దంపతులు విగ్రహాలంకరణలు చేసి భాజ భజంత్రీలతో ఊరేగింపుగా గ్రామ పంచాయతీ ఆవరణలో కళ్యాణ ఉత్సవాలకు సిద్ధం చేసి ఆంజనేయస్వామి గుడిలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ ఉత్సవానికి గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ఉత్సవాలలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో సీతారామ ఉత్సవ కమిటీ గౌరవ సభ్యులు సిద్దన్న రమేష్, కడారి సాయిలు , మురహరి రవి అమ్మ రాజేష్ ,కమిటీ బాధ్యులు బుర్రి యాదగిరి, కడారి బీరయ్య, మురహరి విజయ్, చీర అశోక్, బండి హరీష్, పల్లగొండ తిరుపతి, కాట్ల రాములు, మేడి రాజ్ కుమార్, నార్లాపురం ఐలయ్య, ఊరుగొండ కుమారస్వామి, మరాటి శీను, పోతు వీరన్న, శీలం రాజు, ,గుండెబోయిన బిక్షపతి ,మేడి రమేష్, జన్ను నరేష్,మరాటి కుమారస్వామి, దయ్యాలా చేరలు , పోతరాజు మహేష్, బరిగెల రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని స్ఫూర్తితో ఉన్నత విలువలకు కట్టుబడాలి

**శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ శ్రీరామనవమి ప్రతి ఇంట్లో అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ప్రజలకు, జనసైనికులకు, వీర మహిళలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఆ రాముడిని స్ఫూర్తిగా భావించి ఉన్నత విలువలకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారన్నారని, శ్రీరాముడి అనుగ్రహంతో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలు సుభిక్షంగా నిలవాలని ఆకాంక్షించారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీహరి రాజు



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ( శ్రీరామనవమి ) సందర్భంగా... గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ప్రారంభించడం జరిగింది. శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమును వీక్షించేందుకు భక్తులు తండోపతండాలుగా కదిలి రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,మండల కాంగ్రెస్ రైతు కమిటీ అధ్యక్షులు పసుల రాముడు మండల కాంగ్రెస్ నాయకులు పసుల రాజా వర్ధన్, రాఘవేంద్ర, బాబ్జి,సురేష్,శ్రీను,పసుల నరసింహ మరియు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీటు సాధించిన విద్యార్థినికి ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జె మాధవి/జె ఈశ్వర్ కూతురు జె ఉమాదేవి శ్రీరంగాపూర్ ప్రగతి విద్యాలయం నందు చదువుతూ... గురుకుల పాఠశాల పరీక్షలు రాసి మహబూబ్ నాగర్ జిల్లా (రంగారెడ్డి గూడ) లో సీటు సాధించింది.

ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ సభ్యులు నిన్న రాత్రి చిన్నారి జె ఉమాదేవికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సన్మాన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఎస్సీ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో చిన్నారి ఉమాదేవి కి శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది.ఎస్సి పెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉమాదేవి నువ్వు ఇంకా ఉన్నత చదువులు చదువుతూ గొప్ప స్థాయికి చేరుకోవాలని మన ఊరుకు మరియు మన అంబేద్కర్ కాలనీకి మంచి పేరు తీసుకురావాలని వారు మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో... ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్ వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న జిల్లా నాయకులు జె పర్వతాలు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ కన్వీనర్ జె లక్ష్మణ్ పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె చంద్రయ్య పట్టణ ఉపాధ్యక్షులు కె రవి కుమార్ మండల యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్ పట్టణ యూత్ కన్వీనర్ వంశీదేవ్ పట్టణ కోశాధికారి జె రాముడు,ఎస్సి పెడరేషన్ సభ్యులు జె రామస్వామి,కె బాలస్వామి,జె పెద్ద కురుమయ్య,జె రాజు,హాస్టల్ బాలస్వామి,జె వంశీ కుమార్ మరియు అంబేద్కర్ కాలనీ వాసులు కె డాక్టర్ కురుమయ్య,బి మునిందర్, జి శివ,మహిళలు చిన్నబాలకిష్టమ్మా మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ.




**హైదరాబాద్ పెన్ పవర్:** నియోజకవర్గం లోని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం శాంతియాత్ర నిర్వహించారు. తొలుత క్రైస్తవ సంఘ పెద్దలు మాట్లాడుతూ.. పాస్టర్ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్న నేపథ్యంలో పారదర్శకంగా న్యాయవిచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చిట్యాల వైభవంగా సీతారాముల కళ్యాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** చిట్యాల గ్రామంలో మరియు పెద్దవంగర గ్రామాలలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవలాలలో పాల్గొన్న ఈదురు. ఐలయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దవంగర ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవస్థాన చైర్మన్ రావుల. శ్యామ్ సుందర్ రెడ్డి మాజీ సర్పంచ్ రావుల.శ్రీనివాస్ రెడ్డి దేవస్థాన డైరెక్టర్లు కొల్లూరి.రమేష్ గట్ల. లక్షనారాయణ కట్కరి సోమలింగం కొల్లూరి.నారాయణ పులుగుజ్జు.భిక్షపతి పురోహితుడు ఆరుట్ల.రంగాచార్యులు మాజీ సర్పంచ్ కేతిరెడ్డి.దీపిక. సోమనరసింహ రెడ్డి రావుల.మమత రెడ్డి యువకులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్ని సీతారాముల కళ్యాణన్ని అంగరంగవైభవంగా జరిగింది.

# నేరాలను అరికట్టడానికి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించిన పేట రూరల్ సీఐ సుబ్బ నాయుడు, ఎస్సై అనిల్

**హైదరాబాద్ పెన్ పవర్:** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చిలకలూరిపేట రూరల్ పరిధి నందు రూరల్ సీఐ సుబ్బ నాయుడు, రూరల్ ఎస్సై అనిల్ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సుబ్బనాయుడు మాట్లాడుతూ
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుచున్నది.ప్రజలకు భద్రతపై భరోసా కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సమాజంలో జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రత పరమైన నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగిస్తూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ %నాూ% లు ప్రతి రోజు సాయంత్రం ముఖ్యమైన కూడళ్ళలో, ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశాలలో విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, దీనివలన నేరాలు నియంత్రించవచ్చునని తెలిపారు. ప్రజలు సంఘముగా సంఘటితంగా ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలను సమిష్టిగా సాధించగలరనీ, అప్పుడు సంఘ అభివృద్ధితో పాటు స్వీయ అభివృద్ధి కూడా జరిగి సమాజంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయని తెలిపారు. కావున ప్రజలు పోలీస్ వారితో సమన్వయం కలిగి వారి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు వారి ఆజ్ఞలను, సూచనలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, మరియు ఇతర నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాను అరికట్టనున్నట్లు తెలిపారు. మహిళల కళాశాలలు, బాలికల పాఠశాలలు, బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు మరియు ముఖ్యమైన కూడళ్ళలో పెట్రోలింగ్ మరియు గస్తీ పటిష్టంగా నిర్వహించనున్నట్లు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే



ఆకతాయిల పై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.కొందరు వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల నియమ నిబంధనలు పాటిస్తూ సరైన మార్గంలో వెళుతున్న వాహనదారులు మరియు పాదచారులు కూడా ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని, కావున తరచు ముఖ్యమైన కూడళ్ళలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు
తీసుకొని మరోసారి మద్యం సేవించి వాహనం నడపకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఓవర్ లోడింగ్ మరియు హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారి మీద మోటారు వాహనాల నూతన చట్టాల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని తెలిపినారు.

# కందుల శ్రీకాంత్ గౌడ్ అరెస్టుకు రంగం సిద్ధమైనట్లేనా..!?

**హైదరాబాద్ పెన్ పవర్:** : వైసీపీ పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ గౌడ్ ను పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అతని అరెస్టుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తుండటంతో స్థానిక మాజీ మంత్రి విడదల రజిని సాహకారంతో , వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రెండు నెలల క్రితం పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అన్ని వర్గాల వారిని స్వయంగా కలుస్తూ బీసీలపై జరుగుతున్న దాడులను మనమందరం ఐకమత్యంగా ఎదుర్కోవాల్సి ఉందని తెలియజేస్తున్నారు. అధికార పార్టీ తమ పార్టీ పాలన సరిగా లేదని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులను అడ్డం పెట్టుకొని వేధింపులకు పాల్పడుతున్నట్లు
ఆ పార్టీ నాయకులకు తెలియజేస్తున్నారు.
ఈనేపథ్యంలోనే బీసీ యువ నాయకుడైన కందుల శ్రీకాంత్ గౌడ్ ను హత్యాయత్నం కేసు నమోదు



చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచార మేరకు తెలుస్తుంది.ఓ వ్యక్తి ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు మేరకు సుమారుగా 5సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఉన్నట్లుగా వైసిపి నాయకులు పేర్కొంటున్నారు.

# ఇంచార్జి దద్దాల ఆధ్వర్యంలో ఘనంగా బూచేపల్లి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:** వైయస్ఆర్ సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ శివన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు.అనంతరం గార్లపేట రోడ్డులో గల ఓల్డ్ ఏజ్ హోమ్ నందు చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,దంతులూరి ప్రకాశం,రాచపూడి మాణిక్యాల రావు, ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గాంఢ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,యక్కంటి శ్రీనివాస రెడ్డి,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,తమ్మినేని సుజాత, నాగమణి,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, దాసరి మురళి,దేవకీ రాజీవ్, పోలక సిద్ధారెడ్డి,షేక్ జిలాని,యర్రబల్లి దేవరాజ్,గోడి నారాయణ రెడ్డి,బత్తుల మాలి,షేక్ రహీం,ముల్లంగి శ్రీహరి రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి,హనుమాన్ రెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,షేక్ రహిమాన్, షేక్ కరీముల్లా,షేక్ మదార్ వలి,షేక్ నాగూర్ వలి, సోషల్ మీడియా ఇసాక్, తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి,ఆంద్రా వెంకటరావు,విల్సన్,మడతల వెంకటేశ్వర రెడ్డి,ఏకుల సుబ్బారెడ్డి,షేక్ ఖాసీం వలి, దరుకుమల్లి కోటిరెడ్డి,ఈర్ల శ్రీను,కంటూ కేశవ,షకీలా, భారతి,సుస్మిత, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో సీటు సాధించిన విద్యార్థినికి ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జె మాధవి/జె ఈశ్వర్ కూతురు జె ఉమాదేవి శ్రీరంగాపూర్ ప్రగతి విద్యాలయం నందు చదువుతూ... గురుకుల పాఠశాల పరీక్షలు రాసి మహబూబ్ నాగర్ జిల్లా (రంగారెడ్డి గూడ) లో సీటు సాధించింది. ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ సభ్యులు నిన్న రాత్రి చిన్నారి జె ఉమాదేవికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సన్మాన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఎస్సీ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో చిన్నారి ఉమాదేవి కి శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది.ఎస్సి పెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉమాదేవి నువ్వు ఇంకా ఉన్నత చదువులు చదువుతూ గొప్ప స్థాయికి చేరుకోవాలని మన ఊరుకు మరియు మన అంబేద్కర్ కాలనీకి మంచి పేరు తీసుకురావాలని వారు మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో... ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్ వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న జిల్లా నాయకులు జె పర్వతాలు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ కన్వీనర్ జె లక్ష్మణ్ పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె చంద్రయ్య పట్టణ ఉపాధ్యక్షులు కె రవి కుమార్ మండల యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్ పట్టణ యూత్ కన్వీనర్ వంశీదేవ్ పట్టణ కోశాధికారి జె రాముడు,ఎస్సి పెడరేషన్ సభ్యులు జె రామస్వామి,కె బాలస్వామి,జె పెద్ద కురుమయ్య,జె రాజు,హాస్టల్ బాలస్వామి,జె వంశీ కుమార్ మరియు అంబేద్కర్ కాలనీ వాసులు కె డాక్టర్ కురుమయ్య,బి మునిందర్, జి శివ,మహిళలు చిన్నబాలకిష్టమ్మా మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కుసంగీ గ్రామంలో స్థానిక హనుమాన్ దేవాలయం ఘనంగా సీతారామ కళ్యాణం







**హైదరాబాద్ పెన్ పవర్:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామం స్థానిక హనుమాన్ మందిర్ లో సీతారాముల విగ్రహాలను కళ్యాణ వేదికపై స్వాగతించి బ్రాహ్మణ పండితులచే అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణాన్ని నిర్వహించరు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కళ్యాణోత్సవంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు పాటలు భక్తులను కనువిందు చేశాయి. సాయంత్రం సీతారాముల పల్లకి సేవ భజన సంకీర్తనలతో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొగిల్ రెడ్డి, సయ్యద్ యూసుఫ్, ఆర్ అంజయ్య, మహిపాల్ రెడ్డి, కే సంగమేశ్వర్ గౌడ్, సురేష్ గౌడ్, వీరారెడ్డి, నారాయణ రెడ్డి, రమేష్ పంతులు, డి వెంకటేశం, నర్సింలు, విజ్ఞేశ చారి, రాజు, ప్రకాష్ గౌడ్, వెంకట్ గౌడ్, గ్రామ యువకులు, ఆగమయ్య, శశిధర్ గౌడ్,ప్రసాద్ గౌడ్, సతీష్ గౌడ్, మల్లేష్ గౌడ్, యువజన సంఘాల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**హైదరాబాద్ పెన్ పవర్:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని పుష్ప గుచ్చము అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి ,డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి ,రాష్ట్ర మహిళా జేనరల్ సెక్రటరీ రఫియా బేగం,డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్ ,సోమన్నగారి శ్రీధర్ రెడ్డి ,పండరి రావు ,ఆకుల హరికిరన్ హరికిరన్ ,నాగిరెడ్డి ,గఫ్ఫార్,భాస్కర్ రెడ్డి, జగదీష్ నార్ల ,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు లో ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక బీజేపీ పార్టీ అసెంబ్లీ కార్యాలయం నందు బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ తొగట నరసింహులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జెండావిష్కరణ గావించి, ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు జట్టప్ప,సీనియర్ నాయకులు జగ్గాపురం ఈరన్న,చేనేత శివ,చరణ్,శ్రీ చక్ర నాగరాజు,గణేష్ సిల్క్ వీరేష్,బండా రవి,సురేంద్ర,బజారి,రాజేశ్వరి,భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొర్నెపాటి బెంజిమెన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రతిపాటి

**హైదరాబాద్ పెన్ పవర్:** పట్టణములోని 17 వ వార్డు, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు లో గల, తెలుగుదేశం పార్టీ కెవిస్ ఎస్ సభ్యుడు కొర్నెపాటి బెంజిమెన్ మృతి చెందగా, వారి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మురకొండ మల్లిబాబు, మద్దిబోయిన శివ, కక్కెర నాగేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మచ్చా వెంకటేశ్వర్లు,తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.



బాణావతు భీముడు నాయక్ పార్థివ దేహానికి ప్రత్తిపాటి నివాళి.
పట్టణములోని34 వ వార్డు, సాంబశివ నగర్ కి చెందిన బాణావతు భీముడు నాయక్ మృతి చెందగా, వారి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**హైదరాబాద్ పెన్ పవర్:** : హనుమంతునిపాడు మండలం వెంగపల్లి గ్రామం లోని రామాలయం నందు గ్రామస్తులు ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక అంశాల్లో విద్యార్థులు రాణించాలి మాజీమంత్రి ప్రత్తిపాటి

**ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల అసక్తి, అభిరుచి ప్రకారం వారిని తీర్చిదిద్దాలి : ప్రత్తిపాటి.**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒత్తిడితో కూడిన విద్యనుంచి విశ్రాంతి లభించాలంటే విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు, తమకు ఆసక్తి ఉన్న ఆటపాటలు, సాంస్కృతిక అంశాలు, ఇతర వ్యాపకాల్లో రాణించాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను తేలికగా సాధించగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని గోల్కొండ గార్డెన్స్ లో జరిగిన చైతన్య లిటిల్స్ స్కూల్ 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు చూసిన అనంతరం, విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్తిపాటి బహుమతులు అందచేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చదువులో పోటీపడటం మంచిదేగానీ, చదువే సర్వస్వమన్నట్టు చిన్నపిల్లల్ని ఒత్తిడికి గురిచేయవద్దని, వారి ఆసక్తి, అబిరుచిని గమనించి పిల్లల్ని ఎలా తీర్చిదిద్దాలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఒత్తిడి, సమాజంలోని పరిస్థితులు తట్టుకొని నిలిచే శక్తియుక్తులు, ఓర్పుసహనం వారికి చిన్నారులకు ఉండవనే విషయం అందరూ గుర్తించాలన్నారు. చైతన్య లిటిల్స్ స్కూల్ 20 ఏళ్లుగా విద్యారంగంలో రాణించడం, తల్లిదండ్రులు ఆలోచనలు, అభిప్రాయాలకు విలువనిస్తూ విద్యార్థుల్ని తీర్చిదిద్దడం మంచి విషయమన్నారు. కార్యక్రమంలో చైతన్య లిటిల్స్ చైర్మన్ ఈదర గిరిబాబు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, గుంటు కోటేశ్వరరావు, హిమవంతరావు, యస్.యస్ సుభాని, మారెళ్ళ అప్పారావు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి దద్దాల



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి ,పుష్పగుచ్ఛము అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,సియస్ పురం జడ్పీటీసీ మేకల శ్రీను,రాష్ట్ర మైనారిటీ వింగ్ సర్పంచ్ షేక్ ఖాదర్ (బుజ్జి), జిల్లా టీయూసీ అధ్యక్షులు మితికేల గురవయ్య,యువజన విభాగం అధ్యక్షులు వాక మళ్ల రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి,పెన్షన్ విభాగం అధ్యక్షులు ఏకుల సుబ్బారెడ్డి,దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి,డాక్టర్ గౌస్,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**హైదరాబాద్ పెన్ పవర్:** పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మరి ఎన్నెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా మీపై ఉండాలని మనోహర్ గారికి తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించనున్న ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్: టీడీపీ కార్యాలయం



**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. నియోజకవర్గంలోని సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ కృష్ణదేవరాయలు, పల్నాడు కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించనున్నట్లు స్థానిక టీడీపీ కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో సోమవారం ఉదయం 10గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పాయి.

కూటమిప్రభుత్వం ఆదినుంచీ ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజలనుంచి పిర్యాదులు స్వీకరించి, పరిష్కారయోగ్యమైన ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపడం జరుగుతుంది. ఫిర్యాదుల స్వీకరణకు అన్నివిభాగాలకు చెందిన జిల్లాఅధికార యంత్రాంగం, మున్సిపల్ కమిషనర్, మూడుమండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఫిర్యాదులకు అధికారులు పరిష్కారం చూపుతారు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని చెప్పాయి.

## శ్రీరామచంద్రుని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి



**హైదరాబాద్ పెన్ పవర్:** పల్నాడు జిల్లా దశరథ తనయునిగా, సీతాపతిగా, ప్రజాపాలకుడిగా రాముని జీవితం ఆద్యంతం ఆదర్శనీయమే : ప్రత్తిపాటి శ్రీరామచంద్రమూర్తి మానవునిగా భూమిపైకి రావడం వెనకున్న అర్థం, పరమార్థం గురించి నేటి యువత తెలుసుకోవాలని, కష్టనష్టాలు, సుఖదుఖాలు, ఆశనిరాశలకు అతీతంగా మానవ జన్మను ఎలా సార్థకం చేసుకోవాలో ఆ పురుషోత్తముడు ఆచరరించి మరీ మనకు తెలియచేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మద్దిమల్లయ్య వీధిలోని రామాలయంలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో, పండరీపురం 4వ లైన్లో పిల్లలమర్రి శ్రీనివాసరావు మిత్రబృందం నిర్వహించిన నవమి వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కల్యాణోత్సవం అనంతరం ప్రత్తిపాటి శ్రీరాముని జీవిత విశేషాల గురించి తెలియచేశారు. ఇచ్చినమాటకు కట్టుబడిన దశరథతనయునిగా, తనవెంట వనవాసానికి వచ్చిన భార్యను రక్షించే సీతాపతిగా, ప్రజల అభీష్టమెరిగి, వారిని రక్షించే గొప్ప పాలకునిగా శ్రీరాముని జీవితంలోని ప్రతి ఘట్టం నేటితరానికి ఆదర్శనీయమని పుల్లారావు తెలిపారు. రాముని గుణగణాలు, ఆదర్శాలు, ఆచరణలో కొంతైనా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నేటియువత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. సాంకేతికత మోజులో పడి సమయాన్ని వృథా చేసుకుంటున్న నేటియువత, రోజులో కొంత సమయమైనా ఆధ్యాత్మిక చింతనతో గడపాలని ఎమ్మెల్యే సూచించారు. దైవప్రార్థన, దైవానుగ్రహంతో ప్రతి ఒక్కరి నడత, నడవడిక, జీవితం కొంతైనా మారుతుందన్నారు. స్వామివివేకానంద తన గురువు రామకృష్ణపరమహంస చూపిన సన్మార్గంలో నడిచి, ప్రపంచానికే ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టిడిపి నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దిబోయిన శివ, కక్కెర నాగేశ్వరరావు, శివమ్మ, తియ్యగూర యశ్వంత్ రెడ్డి, కనమర్లపూడి రమేష్, లక్ష్మి తిరుమల, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, తుబాటి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...





**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్ల లో గల అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం లో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను,బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్





**హైదరాబాద్ పెన్ పవర్** ఆ సీతారాముల దయతో మీ ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీరామనవమి పండుగ శు భాకాంక్షలు.

శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనేక కాలనీలల్లో నిర్వహించిన శ్రీ సీత రాముల కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా శ్రీరాముడు పాటించిన ధర్మం,అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం,లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం అని,ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడు అని గుర్తుచేశారు..ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,వీరేందర్ గౌడ్,సునీత ప్రభాకర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,డాక్టర్.దశరథ్,మన్నెపల్లి సాంబశివరావు,మోహన్ ముదిరాజ్,యలమంచి ఉదయ్ కిరణ్,భరత్,కార్తిక్ గౌడ్,సురేందర్,విజేందర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** కార్యక్రమంలోపాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖరవికుమార్ యాదవ్‌లి

ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్లో పార్టీ కార్యాలయం నందు స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు మన దేశ రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి,భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిందని తెలుపుతూ దేశంలోనే ఒక అత్యంత శక్తివంతమైన పార్టీగా రూపాంతరం చెందిం దేశంలోనే భారతీయ జనతా పార్టీని అగ్రస్థానంలో నిలపడమే మనమంతా ఏకైక లక్ష్యంగా ఎంచుకోవాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు.భారతీయ జనతా పార్టీ స్థాపన ముఖ్య ఉద్దేశందేశభక్తిని పెంపొందించడం, జాతీయవాదం, సమగ్ర మానవతావాదం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, గాంధేయవాదం వంటి సిద్ధాంతాలపై భారతీయ జనతా పార్టీ ఆధారపడి పనిచేస్తుందని రవి కుమార్ యాదవ్ తెలిపారు

అంతేకాకుండా దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడం, పేదరికాన్ని నిర్మూలించడం, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏకైక లక్ష్యమని దానికి అనుగుణంగా మనమంతా సమైక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రేపు రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండా తెలంగాణ గడ్డపై ఎగిరే విధంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త అహర్నిశలు కష్టపడి పని చేయాలని సూచిస్తూ జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా మన చత్త చాటాలని కోరారు. దేశ అగ్ర నాయకులు అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి, నరేంద్ర మోదీ, అమిత్ షా, వంటి ఎంతో మంది నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి ఎంతో కృషి చేశారని తెలుపుతూ,స్వచ్ఛ భారత్ అభియాన్, మేక్ ఇన్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, డిజిటల్

ఇండియా, వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రారంభించి దేశాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ఎంతగానో కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్రావు, రామరాజు, కేశవులు, నర్సింగ్ యాదవ్, నరసింహా చారి, కుమార్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, రమేష్, కమలాకర్ రెడ్డి ,బాలు యాదవ్, వంశీ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, గోపాల్ రావు,రాజిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, గోవింద్, సందీప్ గౌడ్, సురేష్, మహిళా మోర్చా స్రవంతి, అనిత, జ్యోతి, కవిత ,మొదలగు వారు పాల్గొన్నారు.

## బాలింగ్ గౌతమ్ గౌడ్ దంపతులచే హాఫీజ్ పేట్ గ్రామంలో అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం





**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరామనవమి పర్వ నీళ్ళదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పేట్ 109 డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట్ గ్రామం లో గౌతమ్ గౌడ్ దంపతులచే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ మరియు శేరిలింగంల్లి ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ ఏ సి పి హనుమంతరావు చైర్మన్ జెర్రిపేట్ జైపాల్ మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాఫీజ్ పేట కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.

## ధనమ్మ పార్థివ దేహానికి నివాళి



**హైదరాబాద్ పెన్ పవర్:** హనుమంతునిపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన జుటిక ధనమ్మ పార్థివ దేహానికి మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ రాజారావు,సీనియర్ నాయకులు శ్రీరాములు రెడ్డి, వేశాపోగు జక్కరయ్య,మాజీ కో అప్షన్ మౌలాలి, ఇమానియేలు, దేవయ్య,దానియేలు నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంత తేడా వచ్చాక తీసేయొచ్చుగా చంద్రబాబు.. ఇంకా నాన్చటమా?



**హైదరాబాద్ పెన్ పవర్:** గతంతో పోలిస్తే చాలా విషయంలో మారారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. అయితే.. కీలకమైన కొన్ని విషయాల్లో ఆయనలో పాత వాసనలు అలానే కనిపిస్తున్నాయి. పార్టీ గీతను దాటిన తెలుగు తమ్ముళ్లపై చర్యల కత్తి ఝుళిపించే విషయంలో విపరీతమైన నానుడి ధోరణిని ప్రదర్శిస్తుంటారు. దీన్నే అడ్వాంటేజ్ గా తీసుకుంటారు కొందరు నేతలు. స్థానికంగా ఉండే అధిపత్య పోరును మొక్కలా ఉన్నప్పుడే కట్ చేయాల్సింది పోయి.. చూసిచూడనట్లుగా ఉండటం.. క్రమశిక్షణ లేని కారణంగా పార్టీలో అదో లొల్లిగా మారటం అప్పుడప్పుడు చోటు చేసుకుంటూ ఉంటుంది.

ఈ తటపటాయింపు మరికొందరు నేతలు అవకాశం తీసుకునేలా చేస్తుంది. గీత దాటిన ఎవరైనా సరే.. చర్యలు సీరియస్ గా ఉంటాయన్న సందేశాన్ని పంపే విషయంలో చంద్రబాబు గతంలో మాదిరే వ్యవహరిస్తున్నారు. అందుకు కొలికపూడి వ్యవహారమే ఒక ఉదాహరణగా చెప్పాలి. తిరువూరు ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం పార్టీ నేత కొలికపూడి శ్రీనివాసరావు.అయితే.. తిరువూరు పార్టీ నేతలకు.. ఎమ్మెల్యేకు మధ్య లడాయి నడుస్తోంది. దీన్ని రాజీ చేయటమో.. లేదంటే చర్యలు తీసుకోవటమో చేయాలి. కానీ.. ఇవేమీ చేయని చంద్రబాబు తీరుతో ఈ ఇష్యూ అంతకంతకూ ముదురుతున్న పరిస్థితి. తాజాగా నందిగామ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు మంత్రులు.. ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తరచూ వార్తల్లోకి వస్తూ.. పార్టీ పంచాయితీల పెద్దగా మారిన కొలికపూడి ఇష్యూపై పార్టీ అధినాయకత్వం సీరియస్ గా ఉంది.చంద్రబాబు పర్యటనకు సందర్భంగా ఈ వాదనకు బలం చేకూరేలా పరిణామాలు చోటు చేసుకున్నాయి. హెలిప్యాడ్ కు చేరుకున్న చంద్రబాబును తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి నమస్కరించారు. అయితే.. చంద్రబాబు ఒక్క క్షణం ఆయన్ను చూసి.. పక్కనున్న నేతను భుజం తట్టారు. కొలికపూడిని మాత్రం పలుకరించలేదు. చంద్రబాబును కలిసేందుకు మహిళా నేతలు.. ఇతర నేతలు ముందుకు రావటం.. వారికి చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వటంతో కొలికిపూడి ఒంటరి అయినట్లుగా సీన్ మారింది.ఇలాంటి పరిస్థితి కంటే కొలికిపూడి ఇష్యూను సెటిల్ చేయటం.. లేదంటే ఆయనపై చర్యలు తీసుకోవాలే తప్పించి.. ఇలా వ్యవహరించటం ద్వారా స్థానిక పంచాయితీ పరిష్కారం కాకుండా ఉంటుందన్న విషయాన్ని చంద్రబాబు ఎందుకు మిస్ అవుతున్నట్లు? అన్నది ప్రశ్న. గతంలోనూ ఇలానే ఇష్యూలను నాన్చేవారు. అవి కాస్తా ముదిరి పాకాన పడేవి. ఇప్పుడు కూడా అదే ధోరణిని ప్రదర్శించటాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

# ఇజ్రాయెల్ తెగింపు.. ఇద్దరు యూకే ఎంపీల నిర్బంధం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ పార్లమెంటు సభ్యులను (ఎంపీలు) ఇజ్రాయెల్ అధికారులు అడ్డుకుని నిర్బంధించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనను బ్రిటన్ తీవ్రంగా పరిగణిస్తోంది. యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ ఈ చర్యను ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఖండించారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి.లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు మహిళా ఎంపీలు శనివారం లండన్‌లోని లుటాన్ విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. యువాన్ యాంగ్ ఎర్లీ, వుడ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, అబ్తిసామ్ మొహమ్మద్ షెఫీల్డ్ సెంట్రల్‌కు ఎంపీగా ఉన్నారు. టెల్‌అవీవ్‌లోని విమానాశ్రయంలో దిగిన వెంటనే ఇజ్రాయెల్ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని నిర్బంధించినట్లు తెలుస్తోంది. అయితే కొంత సమయం తర్వాత వారిని విడుదల చేశారు.ఈ ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.

ఇజ్రాయెల్ చర్యపై యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా స్పందించారు. "ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను" అని లామీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించిందని లామీ స్పష్టం చేశారు. ఇలాంటి సమయంలో యూకే ఎంపీలను నిర్బంధించడం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇద్దరు యూకే ఎంపీలను నిర్బంధించిన ఘటనను బ్రిటన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇజ్రాయెల్‌తో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపే అవకాశం ఉంది. ఒకవైపు గాజాలో శాంతి కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

# ఆర్ఎస్ఎస్ టార్గెట్...రాహుల్ చెప్పినట్లే అవుతుందా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో వక్ఫ్ సవరణ బిల్లు 2025 పార్లమెంట్ ఆమోదం పొందింది. అయితే దాని ప్రకంపనలు మాత్రం దేశమంతా అలాగే ఉన్నాయి. ఈ బిల్లు చట్టం అవుతున్న వేళ అడ్డుకునేందుకు ఇతర మార్గాలను ప్రత్యర్థులు అన్వేషిస్తున్నారు. కొందరు సుప్రీంకోర్టుకు వెళు తున్నారు. మరి కొందరు రాష్ట్రపతి అపాయింట్మెంట్ తీసుకుని బిల్లు మీద సంతకం చేయకుండా విన్నపం చేయాలని చూస్తున్నారు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో అయితే దేశంలోని విపక్షాలు అన్నీ ఆగ్రహంగానే ఉన్నాయి. ఇక ప్రత్యేకించి ఒక వర్గం నాయకులు అయితే నిరసనలు వ్యక్తం చేస్తూనే ప్రతిపక్షాల నిస్సహాయత మీద కూడా ఫైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుని కేంద్రం ఆమోదించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని దుయ్యబెట్టారు. బీజేపీ ఆలోచనలను కూడా ఆయన తప్పుపట్టారు.

అంతటితో ఆగని ఆయన ఆర్ఎస్ఎస్ తర్వాత టార్గెట్ ఏమిటో కూడా చెప్పారు. ఆర్ఎస్ఎస్ కాథలిన్ చర్చిలను క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేసే అవకాశం ఉందని ఆయన ఎక్స్ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. దానికి ఆయన ఆర్ఎస్ఎస్ తన వెబ్ సైట్ లో రాసిన ఒక వ్యాసాన్ని ఉదహరిస్తున్నారు. భారత దేశంలో కాథలిన్ సంస్థలకు ఏకంగా ఏడు కోట్ల హెక్టార్ల భూమి ఉందని ఆ వ్యాసంలో రాసిన విషయాన్ని ట్వీట్ లో పంచుకున్నారు. ఈ రోజుకు దేశంలో అతి పెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా కాథెలిన్ సంస్థలు ఉన్నాయని ఆర్ఎస్ఎస్ పేర్కొంది అని రాహుల్ గాంధీ గుర్తు చేస్తున్నారు.

తాను వక్ఫ్ బిల్లు ముస్లింల మీద దాడిగా గతంలోనే చెప్పాను అని ఆయన అంటున్నారు. ఇపుడు చూస్తే ఇతర వర్గాలను కూడా ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుతం క్రైస్తవ సమాజం కూడా ఇబ్బందులో పడినట్లే అని తేల్చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఆర్ఎస్ఎస్ వెబ్ సైట్ వ్యాసంలో ఏముంది అన్నది చూస్తే కనుక దేశంలో ఎవరికి ఎంత ఎక్కువ భూమి ఉంది అంటూ కాథలిన్ చర్చి వర్సెస్ వక్ఫ్ బోర్డు చర్చ అని హెడ్డింగ్ తో ఆ వ్యాసం సాగుతుంది. ఇక కాథలిన్ సంస్థలకు దఖలు పడిన భూమిలో అత్యధిక భాగాని బ్రిటిష్ పాలకులు ఈ దేశాన్ని ఏలుతున్న కాలంలో అంటే 1927లో ఇండియన్ చర్చి చట్టం ద్వారా దఖలు పడిందని పేర్కొన్నారు.వలసవాదుల కాలంలో లీజుగా తీసుకున్న ఈ తరహా భూములను ఇక మీదట చర్చి ఆస్తిగా గుర్తించబోమని 1965 నాటి ప్రభుత్వ ఉత్తర్వులను కూడా ఈ వ్యాసంలో గుర్తు చేశారు. ఇలా సాగిన ఈ వ్యాసాన్ని ఇపుడు రాహుల్ తన ట్వీట్ లో ప్రస్తావిస్తే బీజేపీ ఆర్ఎస్ఎస్ టార్గెట్ కాథలిన్ చర్చి భూములే అని కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలా కూడా ఆరోపిస్తున్నారు. మరి అలా జరుగుతుందా రాహుల్ చెప్పిందే అవుతుందా అన్నది చూడాలి. ఏది ఏమైనా రాహుల్ వ్యాఖ్యలు అయితే ఇపుడు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి.

# వైసీపీ సోలో : మిత్రులు లేరా... వద్దా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయం అంటేనే మందితో పని. కలసి సాగడం. నంబర్ పెంచుకోవడం. ప్రజాస్వామ్యంలో నంబర్ కి ఉన్న విలువ దేనికీ లేదు. ఈ విషయం బాగా తెలిసి నంబర్ గేం లో తలపండిన వారు చంద్రబాబు అయితే ఆయనకు పూర్తి ఆపోజిట్ గా జగన్ ఉంటారు. తాను సింగిల్ అంటారు. సోలోగానే సో బెటర్ అంటారు.

వైసీపీ పుట్టాక మూడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసింది ఒకటి విజయం సాధించింది. అయితే ఇవన్నీ సోలోగానే. అంతా జగన్ క్రెడిట్ లోనే. ఓటమి కూడా ఆయనే తీసుకోవాలి అన్నది కూడా ఉంది. అయితే రాజకీయాలు ఒకప్పటిలా లేవు కాంగ్రెస్ పార్టీ ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఒంటి చేత్తో పాలించింది. ఎంతో సాధించింది కానీ ఈ రోజుకు చూస్తే కాంగ్రెస్ ఒంటరి పోరు అంటే ఆలోచిస్తుంది.

తనకు నచ్చినా కాకపోయినా అందరితో కలసి వెళ్తోంది. అన్నీ పంచుకుంటోంది. అనేక రాష్ట్రాల్లో అలా కాంగ్రెస్ ఉనికిని కాపాడుకుంటోంది. దీని ఫలితాలు ఏదో నాటికి అయితే వస్తాయని బలంగా నమ్ముతోంది. ఇక ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉన్న తమిళనాడులోని డీఎంకే సైతం పొత్తులు కడుతోంది.

అలాగే తెలంగాణాలో బీఆర్ఎస్ కొంతకాలం లెఫ్ట్ పార్టీలతో దోస్తీ నెరపింది. ఉద్యమ కాలంలో అయితే ఎందరితోనో కలిసి కూడింది 2009 ఎన్నికల్లో టీడీపీతో 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునే ఎదిగింది. ఇక ఏపీలో చూస్తే జనసేన మొదటి నుంచి పొత్తులతోనే వస్తోంది. తెలుగుదేశం గురించి చెప్పాల్సింది వేరేగా లేదు పొత్తులకే కొత్త భాష్యం చెబుతూ ఎప్పటికప్పుడు ఎదుగుతూ వస్తోంది. పొత్తుల వల్ల అత్యధికంగా లాభపడిన పార్టీగా కూడా టీడీపీకి పేరుంది.

మరి రాజకీయం ఇంతలా విపులంగా గతాన్ని వర్తమానాన్ని విడమరచి చెబుతూంటే వైసీపీ మాత్రం సోలో గీతాలన ఆలపిస్తోంది. ఒంటరి పోరుకే రెడీ అంటోంది ఆ పార్టీ నాయకులు అదే మాట మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని ఏకంగా టీడీపీ కూటమిలో కలిపేయడం ద్వారా అంబటి రాంబాబు తమకు ఎప్పటికీ ఇండియా కూటమి వైపు వెళ్ళే ఉద్దేశ్యమే లేదని చెప్పేశారు.




అలాగే ఏపీలో వామపక్షాల విషయం కూడా వైసీపీ పట్టించుకోవడం లేదు ఇప్పటిదాకా పార్టీ ఒంటరిగానే ఆందోళనలు చేసింది. ఫ్యూఅర్ లో కూడా అదే రకమైన ఆలోచనలో ఉంది. నిజానికి చూస్తే ఏపీలో వామపక్షాలను కలుపుకుని పోతే వైసీపీకి బెటర్ అన్నది ఉంది. వారికి బలం తక్కువగా ఉన్నా సిద్ధాంత బలం ఎక్కువ.

పైగా వారు ఉద్యమాలు చేస్తే అవి జనమలోకి బాగా వెళ్తాయి. వారి దన్ను ఉంటే వైసీపీ నిరసనలూ హైలెట్ అవుతాయి. కార్మిక వర్గాలలో బలమైన సంఘాలు వారికి ఉన్నాయి. ప్రతీ నియోజకవర్గంలో కనీసంగా రెండు వేల ఓట్ల దాకా వామపక్షాలకు ఉంది అని ఒక లెక్క చెబుతారు.మరి ఢీ అంటే ఢీ కొడుతున్న ఏపీ రాజకీయాల్లో ప్రతీ ఒక్క ఓటీ కీలకమే అని వేరేగా చెప్పాల్సింది లేదు. ఆ విధంగా చూసుకుంటే కనుక కామ్రేడ్స్ లో చెలిమి వైసీపీకి మేలు అని అంటున్నారు. వారు చాలా వేగంగా జనాల ఒపీనియన్ ని చేంజ్ చేయగలరు అని అంటారు. వైసీపీ తానుగా విమర్శించే జనాలలో వచ్చే ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. అదే కామ్రేడ్స్ చేసే విమర్శలకు ఒక విలువ గౌరవం ఉంటాయని అంటున్నారు.

అయితే వైసీపీ ఆలోచనలు మాత్రం ఒంటరి పోరుకే సై అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. మరో నాలుగేళ్ళలో ఎన్నికలు ఉన్నాయి. ఇంకా చాలా దూరం ఉంది. ఈ మధ్యలో ఏమైనా మార్పులు ఉంటాయా లేదా అన్నది తెలియదు కానీ వైసీపీ అధినాయకత్వం ధోరణి చూస్తే కనుక ఒంటరి పోరుకే రెడీ అన్నట్లుగానే ఉంది అని అంటున్నారు. వామపక్షాలు కూడా వైసీపీ ఫిలాసఫీ తెలుసు కాబట్టి ఆ వైపుగా ఎలాంటి ఆశలు పెట్టుకోవడం లేదు అని కూడా అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలతో బలంగా ఉన్న ఏపీ రాజకీయాల్లో వైసీపీ ఒంటరి పోరు ఆ పార్టీకి ఏ మేరకు మేలు చేస్తుంది. ఏ తీరం చేరుస్తుంది అన్నది అయితే వేచి చూడాల్సిందే మరి.

# అయోధ్య రాముడికి 'సూర్య'తిలకం.. చూసి తీరాల్సిన అద్భుతం



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశమంతా శ్రీరామ నామస్మరణతో పులకించిపోతోంది. భక్తులు రామయ్య ఆలయాలకు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి. గత ఏడాది జనవరిలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి. ఈ శుభ సందర్భంగా అయోధ్య ఆలయంలో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు తిలకంలా ప్రకాశించాయి. ఈ అపురూప ఘట్టాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ నిర్మాణం సమయంలోనే సూర్య కిరణాలు స్వామివారి నుదిట తిలకం దిద్దేలా శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ అద్భుత దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అయోధ్య రామాలయం నిర్మాణం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, నిపుణులు మరియు కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సంయుక్తంగా అయోధ్య రామాలయంలో ఈ సూర్య తిలకం వ్యవస్థను ఏర్పాటు చేశారు. గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా దీనిని రూపొందించారు.

**కటకాలతో ప్రత్యేక ఏర్పాట్లు:**

రామయ్య విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడటానికి ఆలయం మూడవ అంతస్తులో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కుంభాకార – పుటాకార కటకాలను ఉపయోగించి, వాటిని పైపులతో అనుసంధానించి ఒక ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించారు. ఆలయం పైభాగంలో సూర్యకాంతిని గ్రహించడానికి ఒక పరికరం ఏర్పాటు చేశారు. అక్కడ గ్రహించిన కాంతి, పైపుల లోపల అమర్చిన కటకాల ద్వారా ప్రసరించి, బాలరాముడి నుదుటిపై అచ్చంగా తిలకం వలె కనిపిస్తుంది. ఈ అద్భుత దృశ్యాన్ని చూడటానికి భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.

ప్రతి శ్రీరామ నవమి రోజున ఈ సూర్య తిలకం ఆవిష్కృతం అవుతుంది. దీని కోసం ప్రత్యేకమైన మెకానిజం ఉంది. గేర్ టీత్ మెకానిజం ద్వారా 365 రోజులు సూర్యకాంతిని గ్రహించే అద్దం కదులుతూ ఉంటుంది. సరిగ్గా శ్రీరామనవమి సందర్భంగా, అది నిర్ణీత స్థానానికి చేరుకుంటుంది, తద్వారా సూర్య కిరణాలు బాలరాముడి నుదుటిపై తిలకంలా పడతాయి. ఈ ఆలయ నిర్మాణంలో కేవలం వాస్తు శాస్త్రాన్నే కాకుండా, అనేక శాస్త్రీయ , సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని స్పష్టమవుతోంది. గత ఏడాది రాముడి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత అయోధ్య రామాలయానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. కోట్లాది మంది భక్తులు అయోధ్యకు వచ్చి బాలరాముడిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదాలు పొందుతున్నారు. మహాకుంభమేళా సమయంలో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కూడా యూపీలోని అయోధ్యకు వెళ్లి రాముడి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# శివుడు.. మై ఫేవరెట్ గాడ్.. నేటి యువతకు మోడ్రన్ శివ



హిందూ మతంలో చాలా మంది దేవుళ్లు ఉన్నారు. మామూలుగానే ఒక్కో దేవుడికి ఒక్కోరకం భక్తులు ఉంటారు. భక్తులంటే పూజలు, పునస్కారాలు, ఉపవాసాలు, జాగారాలు చేస్తుంటారు. కానీ శివ భక్తులు మాత్రం అలా వీళ్లు కాస్త ప్రత్యేకం. శివుడ్ని దేవుడిగానే కాక, ఒక ఐకాన్ భావిస్తారు. అందుకే శివుడికి యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. శివుడు ఒక్కొక్కరికి ఒక్కోలా అర్థం అవుతున్నాడు. మనం ఇప్పటిదాకా పురాణాల్లో విన్న శివుడికి, ఈ శివుడికీ చాలా తేడా ఉంది.. ఈయన మోడ్రన్ శివుడు.

**సింపుల్ శివ**

శివుడ్ని ఇష్టపడడానికి అతని సింప్లిసిటీయే కారణం, శివుడ్ని ఎంతో శక్తివంతుడిగా కొందరు తెలియని అమాయకుడిలా మరికొందరు చూస్తున్నారు. అందుకే ఆయన్ను భోజ శంకరుడు అని కూడా అంటారు. భోకా అంటే లౌక్యం తెలియని సాదాసీదా మనిషని అర్థం. వజ్రాలు, దండలు. కిరీటాలు ధరించకుండా దిగంబరంగా ఉంటాడు. ఎటువంటి ఆరాటాలు చేతిలో త్రిశూలం, మెడలో పాము ధరించి తన పాటికి తను శ్మాశానాల్లో, హిమాలయాల్లో గడుపుతాడు.

శివుడు మనిషిలా పుట్టి తపస్సుతో దేవుడు అయ్యాడు. అందరి దేవుళ్లకి ఉండే సూపర్ పవర్సే కాకుండా మనుషులకు ఉండే మాములు ఎమోషన్స్ కుడా శివుడికి ఉంటాయి. అతనికి అందరిలాగే కోపం వస్తుంది. కోపంలో చేసిన పనులకి తర్వాత పశ్చాత్తాప పడతాడు. అందరిలాగే భార్యని అమితంగా ప్రేమిస్తాడు. అందరిని ఇట్టే నమ్మేస్తాడు. మనుషుల నుంచి రాక్షసుల దాకా ఎవరు ఏదీ అడిగినా.. కాదనకుండా ఇచ్చేస్తాడు. ఇంత సింపుల్గా మనం నిత్యం చూసే మనిషిలానే ఉంటే ఎవరైనా

**ఎందుకు ఇష్టపడరు?**

అంతే కాదు, శివుడికి భక్తి విషయంలో కూడా భేదభావాలుండవు. పురాణాల్లో రాక్షసుల దగ్గరనుంచి దేవుళ్ల దాకా అందరూ శివ భక్తులే. అంతెందుకు, ఇప్పుడు కాశీలో కనిపించే అఘోరాలే దానికి ఉదాహరణ. వాళ్లు సాధారణ మనుషులు చేసే పనులకు భిన్నంగా చేస్తారు. ఎందుకని అడిగితే... "మంచి, చెడు రెండూ శివుడే. శివ తత్వానికి ఏదీ అతీతం కాదు. అంతటా శివుడు వ్యాపించి ఉంటాడు' అని చెప్తారు.

**లవింగ్ శివ**

ఒకప్పుడు 'ఎలాంటి భర్త కావాలి?' అని ఏ అమ్మాయిని అడిగినా రాముడి లాంటి భర్త కావాలని చెప్పేవాళ్లు. కానీ ఇప్పుడు ఎవరిని అడిగినా 'శివుడు కావాలి' అంటున్నారు. ఈతరం అమ్మాయిలు. "శివుడిలో అమితంగా ఇష్టపడేది ఆయన ప్రేమనే. ఇప్పటి వరకు ఎవ్వరికీ లేని పేరు ఒక్క శివుడికే ఉంది, అర్ధనారీశ్వరుడని. 3 ఏకంగా తన శరీరంలో సగభాగాన్ని భార్యకు ఇచ్చేశాడు. ఏ పురాణాల్లో అయినా ఇంతకన్నా గొప్పగా ప్రేమించే పురుషుడు మరొకడు " ఉండడు" అంటున్నారు అమ్మాయిలు. శరీరంలోనే కాదు జీవితంలో కూడా సగభాగం భార్యకు సమర్పించే గ్రేట్ లవర్ శివుడు అన్నది వాళ్ల అభిప్రాయం.

**యాంగ్రీ శివ**

శివుడి కోపమే ఆయనకి యూత్లో మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. శివుడు మూడో కన్ను తెరిస్తే సృష్టి అంతా నాశనం అనే మాటలు వినే ఉంటారు. కానీ ఇప్పటి జనరేషన్ వాళ్లు ఈ మూడో కన్నుకి కొత్త అర్థాలు చెప్తున్నారు. మూడో కన్ను అంటే అవగాహనా దృష్టి అని చెప్తున్నారు. ప్రపంచంలో మనం చూసేదంతా నిజం కాదు కదా, పైపెచ్చు ఆ కళ్లు మెదడుకు అన్ని రకాల చెత్తను చేరవేస్తాయి. అందుకే మరొక కన్ను, అంటే 'థర్డ్ పర్సన్ పాయింట్ ఆఫ్ వ్యూ' అన్న మాట. కేవలం మనం చూసింది. విన్నది. నమ్మేయకుండా ఇంకో కోణంలో ఆలోచించాలని ఆ మూడోకన్ను అర్థం అని కొంతమంది చెప్తున్నారు.

**పీసపుల్ శివ**

ఇంకో వైపు రౌద్రానికి భిన్నంగా శివుడ్ని శాంతి కోణంలో చూసేవాళ్లు మరికొంత మంది.

సాధారణంగా ధ్యానం అంటే బుద్ధుడే గుర్తొస్తాడు.. కానీ శివుడు బుద్ధుడి కంటే ముందే గొప్ప ధ్యాని అని, ఆది యోగి అని అంటున్నారు ఈ జనరేషన్ మోడ్రన్ శివ భక్తులు. శివుడు ధ్యానం చేసే ప్రతిమను ఎదురుగా పెట్టుకొని ధ్యానం చేసేవాళు ల్ల కూడా ఉన్నారు.

డ్యాన్సింగ్ శివ

శివుడి రూపాల్లో చాలా మందికి బాగా నచ్చేది నటరాజ రూపం. శివుడి డ్యాన్స్ కి చాలామంది ఫ్యాన్స్ ఉన్నారు. ముఖ్యంగా కోపంతో శివుడు చేసే శివతాండవం చాలా మందికి స్ఫూర్తి. ఒకప్పుడు క్లాసికల్ డ్యాన్సర్లు నటరాజ విగ్రహం ముందు పెట్టుకొని ప్రాక్టీస్ చేసేవాళ్లు. ఇప్పుడు చాలా మంది యంగ్ డ్యాన్సర్ల మొబైల్స్ కూడా నటరాజు వాల్ పేపరే కనిపిస్తోంది.

# అర్ధరాత్రి తినొద్దు.. తింటే ఈ రోగాలు గ్యారంటీ



బరువు అమాంతం తగ్గిపోతే బాగుండు అనుకుంటారు కొందరు. తగ్గడం కంటే అసలు పెరగకుండా చూసుకుంటే మంచిది అంటారు. డైటీషియన్లు. కానీ బరువు పెరిగితే డైట్, ఫిట్ నెస్.. చాలా రకాల మార్గాలుంటాయి. అయితే లైఫ్ స్టయిల్ లో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకుంటే ఈజీగా బరువు తగ్గొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకే రోజూ దినచర్యలలో కొద్దిగా మార్పు చేసుకుంటే సరి.

భోజనం హడావిడిగా చేయడం వల్ల జీర్ణక్రియలో మార్పులు వస్తాయి. అందుకే ఆహారం తినేటప్పుడు నెమ్మదిగా నమిలి తినాలి. దానివల్ల పొట్ట నిండినట్టుగా కాకుండా కొంత ఖాళీ ఉంటుంది.

రాత్రి భోజనం చేశాక ఏదో ఒక తీపి పదార్థం తినడం అలవాటు ఉంటుంది కొంత మందికి. అది మానేయాలి. మరికొంత మంది ఆకలి వేస్తే అర్థరాత్రి అని చూడకుండా ఫ్రిజ్లో ఏముంటే అవి తినేస్తుంటారు. అది అసలు మంచిది కాదు. ఒకవేళ ఎక్కువగా ఆకలి అనిపిస్తే నీళ్లు తాగడమో, నట్స్ లాంటివి తినడమో చెయ్యాలి.

కార్బోహైడ్రేట్స్ ఉండే పదార్థాలు ఎక్కువ తింటే మంచిది. బ్రెడ్ కంటే కూడా తృణధాన్యాలతో చేసిన పదార్థాలు తింటే మంచిది. వర్కవుట్స్ చేశాక వీటిని తింటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. 0 కూల్డ్రింక్స్, టీ, కాఫీ, చక్కెర కలిపిన జ్యూస్లు తాగితే బరువు పెరుగుతారే కానీ ఎప్పటికీ తగ్గరు.

అన్నిటికంటే ముఖ్యం నిద్ర. సరిగా నిద్ర లేకపోతే శక్తి సన్నగిల్లుతుంది. ఫలితంగా ఆకలి పెరుగుతుంది. నిద్ర లేకపోవడం వల్ల జీర్ణక్రియలో కూడా మార్పులొస్తాయి. కాబట్టి రోజుకు ఆరుగంటలు తప్పకుండా నిద్ర పోవాలి. అలాగే ఎనిమిది గంటలకు మించిన నిద్ర కూడా మంచిది కాదు.

# నల్ల బియ్యం? సాగు.. పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ..



ఆహారమే తొలి ఔషదం అంటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వారికి అవసరమైన పోషకాలను అహారధాన్యాల నుంచే పొందేవారు. కానీ కాలం మారింది. వ్యవసాయ రంగంలోనూ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆహారంలో పోషకాలు కరువయ్యాయి. రైతులు అధిక దిగుబడులు అందించే వరి రకాల సాగుకు అలవాటు పడిపోయారు. అయితే ఈ మధ్యకాలంలో సేంద్రియ విధానంలో పండిన పోషకాల పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

తెల్ల బియ్యం చూసి ఉంటారు. దానితో చేసే అన్నం తినీ ఉంటారు. కానీ ప్రస్తుతం ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో నల్ల బియ్యం తెరపైకి వచ్చాయి. నల్ల బియ్యం అన్నాన్ని తినేందుకు కొందరు మొగ్గు చూపుతున్నారు. దీంతో నల్లవరి సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.ఖరీఫ్ సీజన్లో నల్ల వరి నాట్లు వేసేందుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా నల్ల వరి సాగు ఎక్కువ దిగుబడి( ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్లు ) సాధించవచ్చు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ యొక్క వ్యవసాయ విజ్ఞాన కేంద్రం తెలిపిన ప్రకారం.. నల్ల వరిని సాగు చేసు పొలంలో నాగలితో మొదట దున్నాలి. ఆ తరువాత 2 నుంచి 3 సార్లు కల్టివేటర్?తో దున్ని సాగు భూమిని సిద్ధం చేసుకోవాలి. పంట పొలంలో ఎక్కువకాలం నీరు ఉండేలా తగు ఏర్పాట్లు చేసుకోవాలి. అయితే నాటు వేసే ముందు.. పంటను కోసే సమయంలో పొలాన్ని నీటితో నింపి చదును చేయాలి. . నల్ల వరి నాట్లు వేసేటప్పుడు రైతులు జిబామృత్, వర్మీకంపోస్టు, జీవ ఎరువులు వాడతారు. దీని సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని నివారించాలి. ఇది సేంద్రీయంగా పెరగడంతో .. పోషకాలు ఎక్కువుగా ఉంటాయి.

బ్లాక్ రైస్ ను మొదట చైనాలో పండించారు. రైతాంగం నల్లవరి సాగు చేస్తూ అధిక అదాయాన్ని పొందుతున్నారు. ప్రకృతి సేద్య విధానాన్ని అవలంభిస్తూ తక్కువ ఖర్చుతో ఈ నల్లవరి సాగు చేయవచ్చు. మార్కెట్లో నల్ల బియ్యానికి మంచి ధర రూ. 250 నుంచి 500 వరకు పలుకుతుండటంతో రైతులు నల్లవరి సాగుచేసేందుకు మొగ్గుచూపుతున్నారు. మన దేశంలో మణిపూర్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో నల్ల వరిని అధికంగా సాగు చేస్తున్నారు. నల్ల వరి సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండటంతో అస్సాంలోని వివిధ ప్రాంతాలలో .. సిక్కిం .. ఒడిషాతో సహా కొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా రైతులు నల్ల వరి సాగుపై దృష్టి కేంద్రీకరించారు.

ఖరీఫ్ సీజన్లో నల్ల వరిని ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా బంపర్ దిగుబడి సాధించవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. నల్లటి వరి రకాల్లో కలబతి మరియు చఖావో బాగా ప్రాచుర్యం పొందాయి. ఇంకా ఇవి కాకుండా బ్లాక్ జపనికా రైస్, బ్లాక్ గ్లుటినస్ రైస్, ఇటాలియన్ బ్లాక్ రైస్, థాయ్ బ్లాక్ జాస్మిన్ రైస్ రకాలను నల్లవరిని సాగు చేస్తున్నారు. బ్లాక్? రైస్? లో అనేక పోషకాలున్నందున మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. నల్ల వరి పంట 100 నుండి 120 రోజులలో 4.5 అడుగుల ఎత్తుకు చేరి కోత దశకు చేరుకుంటుంది. ఇది సాధారణ వరి పంట కంటే పెద్దదిగా ఉంటుంది. చీడపీడల బెడద లేకపోవటం సాధారణ ఎరువుల వినియోగించటం ద్వారా ఈ పంటను సాగు చేయవచ్చు.సాధారణ వరి పంటలాగే, నల్ల వరి పంట ఉత్పత్తి ఎకరాకు సగటున 12 నుంచి -15 క్వింటాళ్లు. నల్ల బియ్యాన్ని ఎక్కువగా ఖీర్ రూపంలో ఔషధంగా ఉపయోగిస్తారు. పిండి, సెమోలినా, సిరప్, బీర్, వైన్, కేకులు, రొట్టెలు, లడ్డూలు , ఇతర తీపి ఆహారాలు , సౌందర్య ఉత్పత్తులతో సహా కొన్ని ఇతర వస్తువుల తయారీలో బ్లాక్ రైస్ ఉపయోగిస్తారు. సాధారణంగా సాధారణ వరి బియ్యాన్ని కిలో రూ.60 నుంచి 70 వరకు విక్రయిస్తారు. కాగా, నల్ల బియ్యం కిలో రూ.250 నుంచి రూ.500 వరకు మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇది గల్ఫ్ దేశాలతో పాటు అనేక యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయబడుతుంది.

బ్లాక్ రైస్ ను పోషకాల గనిగా భావిస్తూ చాలా మంది ఆహారంగా తీసుకుంటున్నారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు,ఆంథోసైనిన్ లు(%ఖుత్ష్రశీఎఖుఅఱఅ%) పుష్కలంగా లభిస్తాయి. గుండె సంబంధిత వ్యాధులతో పాటు, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ నల్ల బియ్యం సంజీవనిలా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు. సాధారణ తెల్ల బియ్యంతో పోలిస్తే ఇందులో ఐరన్, ప్రొటీన్, ఫైబర్, కాపర్, కెరోటిన్ వంటి పోషకాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. డయాబెటీస్ ను అదుపులో ఉంచటం, అధిక రక్తపోటు సమస్య, నరాల బలహీనత తదిర వ్యాధుల నుండి కాపాడుతుందని డాక్టర్లు చెబుతున్నారు.

# డుగ్.. డుగ్.. ఇక బంద్!
## తెలంగాణలో బుల్లెట్ బండి బ్యాన్..?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ మోటార్సైకిళ్ల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ వాహనాల నుండి వెలువడే అధిక శబ్దం ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుండటంతో ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోంది. తరాలు మారుతున్నా బుల్లెట్ బండికి ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. యువతరం దీనిపై ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారు. అయితే, కొందరు వ్యక్తులు తమ వాహనాల నుండి వచ్చే శబ్దాన్ని పెంచడానికి, అందరి దృష్టిని ఆకర్షించడానికి పెద్ద పెద్ద, అనధికారిక సైలెన్సర్లను అమర్చుకుంటున్నారు. దీనివల్ల రోడ్లపై ప్రయాణించేటప్పుడు చుట్టుపక్కల నివాసితులు, ఇతర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఐబుల్లెట్ బండి నుండి వచ్చే అధిక శబ్దం కేవలం ఇబ్బందికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ శబ్ద కాలుష్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అంతేకాకుండా, రహదారులపై వెళ్తున్నప్పుడు బుల్లెట్ల నుండి వచ్చే హఠాత్ మరియు పెద్ద శబ్దాలు ఇతర వాహనదారుల ఏకాగ్రతను దెబ్బతీస్తాయి, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా పెరుగుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడంలో ఆలస్యం జరగడం, డ్రైవింగ్పై సరైన దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి అధిక శబ్దం చేసే బుల్లెట్ బండ్లను నడపడం వల్ల వాహనదారులకు కూడా వినికిడి సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. బుల్లెట్ బైక్లకు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను ఉపయోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన 80 మందికి పైగా వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ఎవరైనా తమ బుల్లెట్ బండ్లకు అనధికారిక సైలెన్సర్లను బిగిస్తే వారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. వాహనాలను సీజ్ చేయడం, భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలు కూడా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల సాధారణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిక శబ్ద కాలుష్యం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే, బుల్లెట్ బండిని ఇష్టపడే కొంతమంది మాత్రం ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం కొందరి నిర్లక్ష్యం వల్ల అందరినీ ఇబ్బంది పెట్టడం సరికాదని వారు వాదిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, ప్రజల ఆరోగ్యం , భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయబడే అవకాశం ఉంది.

# పవన్ లక్ష్యాలు బలంగానే ఉన్నాయా ?



జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా తెలివైన వారు అని వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ మాటకు వస్తే ఆయన రాజకీయ ఎదుగుదల ఆయన మార్క్ వ్యూహాలు చూస్తేనే అన్నీ అర్థం అవుతాయి. కేవలం పదేళ్ళ కాలంలో పవన్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన పార్టీని పెట్టిన తరువాత తొలి ఎన్నికల్లో బీజేపీ టీడీపీలకు మద్దతు ప్రకటించడం ఒక వ్యూహం. 2019లో వామపక్షాలు బీఎస్పీతో కలసి పోటీకి దిగడం మరో వ్యూహం. ఓటమి తరువాత బీజేపీతో వెంటనే జట్టు కట్టడం మరో వ్యూహం. ఎన్నికలకు ఏణ్ణర్థం ముందే టీడీపీతో పొత్తుని అనౌన్స్ చేయడం కూడా అసలైన వ్యూహం. ఇలా కూటమి కట్టించి వైసీపీని ఇంటి బాట పట్టించి తాను కోరుకున్న సేఫ్ జోన్ లో జనసేనను కూర్చోబెట్టడం లో పవన్ మార్క్ రాజనీతి ఉందని అంటారు ఈ రోజున ఆయనకు కేంద్రంలో బీజేపీ దన్ను పూర్తిగా ఉంది.

అలాగే ఏపీలో బలమైన ఒక సామాజిక వర్గం తమ ఆకాంక్షలకు ప్రతీకగా ఆయనను చూస్తోంది. ఏపీలో స్ట్రాంగ్ గా ఉన్న టీడీపీతో బంధం కలుపుకుని ఆ పార్టీని వెన్నుదన్నుగా ఒక్క మరో బలమైన సామాజిక వర్గాన్ని ఆకర్షించే పనిలో కూడా పవన్ వ్యూహాలు ఉన్నాయని అంటున్నారు.తెలుగుదేశం అధినేత చంద్రబాబుకి తరచూ కితాబులు ఇవ్వడం ఆయనను పొగుడుతూ బాబుని మించిన వారు ఎవరూ నాయకులు లేరని చెప్పడంలోనే పవన్ మరో రాజకీయ వ్యూహం ఉందని అంటున్నారు ఆ విధంగా టీడీపీ చుట్టూ అల్లుకున్న బలమైన సామాజిక వర్గంలో కూడా తన పలుకుబడి పెంచుకోవడమే ఆయన మార్క్ ప్లాన్ అని అంటున్నారు. నిజంగా ఈ రోజున చూస్తే టీడీపీని అభిమానించే సామాజిక వర్గానికి ఫస్ట్ ఎప్పటికీ బెస్ట్ చాయిస్ చంద్రబాబే. ఆయనకు వయసు అవుతోంది ఆ తరువాత ఎవరు అంటే లోకేష్ పేరు చెబుతారు. ఆ తర్వాత కచ్చితంగా మూడవ పేరుగా పవన్ ఉంటారు.మరి అలా ఆ సామాజిక వర్గంలో తనకు ఇంతటి కీలకమైన స్థానం సంపాదించడం అంటే పవన్ రాజకీయ వ్యూహం సక్సెస్ అక్కడే ఉందని అంటున్నారు. ఇక బీజేపీకి ఏపీలో బలం తక్కువగా ఉంది. అయితే బీజేపీకి నమ్మకం అయిన మిత్రుడిగా పవన్ ఉన్నారు ఆయన బీజేపీతో పాటుగానే హిందూత్వను తన ఆలోచనగా చేసుకున్నారని అంటారు.

అలాగే సనాతన ధర్మం పట్ల అనురక్తిని పెంచుకున్నారు. బీజేపీ ఫిలాసఫీని ఆవాహన చేసుకుని కాషాయం పెద్దల మెప్పును అందుకున్నారు. అందువల్ల ఏపీలో ఏమైనా రాజకీయ పరిణామాలు జరిగితే కనుక పవన్ ని ముఖ్యమంత్రిని చేయడానికే బీజేపీ సిద్ధంగా ఉంటుంది అని అంటున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకూ సీఎం పీఠం వైపు చూసేందుకు ఎవరూ సాహసించకపోవచ్చు. పవన్ కూడా బాబుని 15 ఏళ్ళ పాటు సీఎం గా ఉండమని కోరుతున్నారు.అయితే అది ఆచరణలో ఎంతవరకూ సాధ్యం అన్నది కూడా ఉంది. బాబు తర్వాత మాత్రం సీఎం రేసులో బలంగా దూసుకుని వచ్చే కూటమి అభ్యర్థిగా పవన్ కచ్చితంగా ఉంటారు అని అంటున్నారు. అది 2029 కావచ్చు లేదా 2034 కావచ్చు. లేదా ఆ మధ్యలో అయినా కావచ్చు అని అంటున్నారుపవన్ కి ఓపిక ఎక్కువ. ఆయన ఇపుడేమీ పీఠం కోసం ఆరాటపడటం లేదు. బాబు వద్ద తాను ఎంతో నేర్చుకుంటాను అని అంటున్నారు. బహుశా ఇలాంటి శిష్యుడు ఒకరు తనకు లభిస్తారని బాబు కూడా ఎపుడూ ఊహించకపోవచ్చు. అలా బాబు మెచ్చిన నేతగా ఉన్న పవన్ ఏ రోజుకైనా సీఎం సీటు అందుకోవాలంటే బలమైన సామాజిక వర్గాల నుంచి ఏ రకమైన వ్యతిరేకత రాకుండా చూసుకుంటున్నారు అని అంటున్నారు.ఐఎటూ గోదావరి జిల్లాలో బలమైన సామాజిక వర్గం దన్ను పవన్ కి ఎప్పటికీ ఉంటుంది. దాంతో పాటు టీడీపీ సామాజిక వర్గంలో కూడా పట్టు సాధిస్తే ఇక తిరుగే లేదు అన్నదే జనసేన అధినాయకత్వం విధానంగా ఉంది అని అంటున్నారు. ఇక టీడీపీని అంటిపెట్టుకుని ఉన్న బీసీలు ఇతర సామాజిక వర్గాలలో కూడా బాబు తరువాత తానే బెస్ట్ చాయిస్ గా అనిపించుకునే ప్రయత్నంలో పవన్ ఉన్నారని అంటున్నారు. ఏది ఏమైనా పవన్ లక్ష్యం అన్నది బలంగానే ఉంది. దానిని సాధించేందుకు కూడా ఆయనకు తగిన వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు.

# బుమ్రా వచ్చేశాడుగా... ముంబయి ఇండియన్స్ లో కొత్త జోష్

## గాయం నుంచి కోలుకున్న బుమ్రా

## బుమ్రా పునరాగమనం చేశాడంటూ ముంబయి ఇండియన్స్ ప్రకటన

## ఆర్సీబీతో ఎంఐ మ్యాచ్ లో ఆడనున్న బుమ్రా!



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబై ఇండియన్స్ అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసేలా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రాబోయే ముంబయి ఇండియన్స్ జట్టులోకి పునరాగమనం చేశాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బుమ్రా జట్టులో చేరాడని ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ వెల్లడించింది. ఎంఐ ఫ్యాన్స్ కు ఇది నిజంగా పూనకాలు తెచ్చే వార్తే. ఎందుకంటే, ఈ ఐపీఎల్ సీజన్ లో సరైన స్ట్రయిక్ బౌలర్ లేక ఆ జట్టు తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ఇప్పటిదాకా 4 మ్యాచ్ లు ఆడితే, అందులో మూడింట్లో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో, బుమ్రా తిరిగొచ్చాడన్న వార్త అభిమానులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతోంది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఒక వీడియోను విడుదల చేస్తూ ప్రకటించింది. "గర్జించడానికి సిద్ధం" అనే క్యాప్షన్‌తో వీడియోను పంచుకుంది. బుమ్రా తిరిగి రావడం ముంబయి ఇండియన్స్‌కు ఎంతో ఊరటనిచ్చే అంశం. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%) గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బుమ్రా పునరాగమనానికి మార్గం సుగమం అయింది. బుమ్రా రాకతో

ముంబై ఇండియన్స్ బౌలింగ్ దళం మరింత బలోపేతం అవుతుంది. బుమ్రా రాకతో జట్టుకు ఒక కొత్త ఊపు వస్తుందని భావిస్తున్నారు. బుమ్రా తన కచ్చితమైన యార్కర్లతో ప్రత్యర్థులను కట్టడి చేయగలడు. ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా ఉంటూ జట్టుకు విజయాలు అందించగల సత్తా ఈ రైటార్మ్ పేసర్ సొంతం. ముంబయి ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్‌లో రేపు వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ లో బుమ్రా ఎలాంటి ప్రభావం చూపిస్తాడన్నది సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది.

# ప్రేక్షకులపై దాడికి ప్రయత్నించిన పాకిస్థాన్ క్రికెటర్


## కివీస్‌తో వన్డే సిరీస్‌లో పాక్ ఓటమి

## ఆటగాళ్లను హేళన చేసిన ప్రేక్షకులు

## పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఆగ్రహం...

## ఓ అభిమానిపైకి దూసుకెళ్లిన వైనం

## ప్రేక్షకుల ప్రవర్తనను ఖండించిన పీసీబీ



**హైదరాబాద్ పెన్ పవర్:** కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ క్లీన్ స్వీప్ ఓటమి ఎదుర్కోవడంతో అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, స్టేడియంలో ఆటగాళు ,, అభిమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఏకంగా అభిమానులపై దాడికి యత్నించాడు. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పందించింది. బే ఓవెల్ మైదానంలో జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో ఆగ్రహించిన కొందరు అభిమానులు ఆటగాళ్లను దూషించారు. డగౌట్‌లో ఉన్న ఖుష్‌దిల్ షాను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడారు. వారిని వారించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఖుష్‌దిల్ షా సహనం కోల్పోయి ఒక అభిమానిపైకి వెళ్ళాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై పీసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది. పాక్ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని దూషించింది విదేశీ ప్రేక్షకులు అని వెల్లడించింది. వారి ప్రవర్తనను ఖండిస్తున్నామని పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసినప్పుడు ఖుష్‌దిల్ షా వారిని వారించడానికి ప్రయత్నించాడని, దీనికి ప్రతిస్పందనగా వారు మరింత అనుచితంగా ప్రవర్తించారని తెలిపింది. స్టేడియం అధికారులు జోక్యం చేసుకుని దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను బయటకు పంపించారని పీసీబీ పేర్కొంది. కాగా, ఆ ప్రేక్షకుల్లో కొందరు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# ఐపీఎల్‌కు రిటైర్మెంట్ అంటూ వార్తలు.. క్లారిటీ ఇచ్చిన ధోనీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని శనివారం వార్తలొచ్చాయి. చెపాక్ వేదికగా దిల్లీ క్యాపిటల్స్, చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవకీదేవీ స్టేడియానికి వచ్చారు. సాధారణంగా వారు మ్యాచ్‌లు చూసేందుకు రారు. కానీ దిల్లీ మ్యాచ్‌కు రావడంతో మాహీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కథనాలు పుట్టుకొచ్చాయి. మ్యాచ్ అనంతరం ధోనీ ఆ ప్రకటన చేయకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ.. తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు. "ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేనింకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి సమీక్షించుకుంటా. ప్రస్తుతం నాకు 43 ఏళ్లు. జులైలో 44వ ఏటలోకి అడుగుపెడతా. ఇంకా ఆడాలా?వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల సమయం ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు.. నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు ఇదే విధానాన్ని కొనసాగిస్తా"

**- మహేంద్ర సింగ్ ధోనీ**


ఇక, ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన సీఎస్కే.. తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చెన్నై తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.

సంప్రదాయ దుస్తుల్లో అలయ ఎఫ్ ఎలిగెంట్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది



# చరణ్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తున్న జాన్వీ

వరుస ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది జాన్వీ కపూర్. సాటి కథానాయికలతో పోలిస్తే జాన్వీ టూమచ్ బోలిగా చెలరేగిపోతోంది. అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా జాన్వీలోని అల్ట్రా గ్లామరస్ కోణం యువతరానికి స్పెషల్ ట్రీట్‌గా మారుతోంది. ఇటీవల లాక్మేవీక్ లో స్పెషల్ కాన్సెప్ట్ తో రక్తి కట్టించిన జాన్వీ కపూర్.. వేదికపై తనదైన గ్లామర్ ని ఎలివేట్ చేస్తూ మతులు చెడగొట్టింది. ఈ భామ బోల్డ్ షో సోషల్ మీడియాను బ్రేక్ చేసింది. ఇంతలోనే మరో యూనిక్ ఫోటోషూట్ తో రెచ్చిపోయింది. ఈ అల్ట్రా స్టైలిష్ అల్ట్రా గ్లామ్ ఫోటోషూట్ నుంచి వరుస ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో షేర్ అవుతున్నాయి.జాన్వీ టాలీవుడ్ లో అడుగు పెట్టాక మరింతగా రెచ్చిపోతోందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అయితే మామ్ శ్రీదేవికి ఉన్న ఇమేజ్ కి భిన్నమైన ఇమేజ్ ని జాన్వీ సొంతం చేసుకుంటోంది. క్లాసిక్ డే నటి శ్రీదేవి గ్లామరస్ పాత్రల్లో నటించినా.. ట్రెడిషన్ పరంగా హద్దులు దాటలేదు. కానీ జాన్వీ అందుకు భిన్నమైన ఇమేజ్ ని తెచ్చుకుంటోంది. ఒక్కోసారి ఈ భామ చెలరేగి గ్లామర్ ని ఎలివేట్ చేస్తుంటే తనను ఉర్ఫీ జావేద్ తో పోలుస్తున్నారు. జాన్వీకి సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ఈ భామ పోస్టింగులు రక్తి కట్టిస్తున్నాయి. జాన్వీ సోషల్ మీడియా పోస్టింగులపై యూత్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా చరణ్ అభిమానులు జాన్వీ బోల్డ్ నెస్ పై రకరకాల కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. యంగ్ టైగర్ తో దేవర లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన జాన్వీ బుచ్చి బాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ సరసన క్రీడా నేపథ్య చిత్రం పెద్దిలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలైతే జాన్వీకి మరింత మంచి పేరొస్తుందని భావిస్తున్నారు. ఇందులో జాన్వీకి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో బుచ్చిబాబు అవకాశం కల్పించాడని చెబుతున్నారు.



కాలాతీతమైన ఆకర్షణతో దివి వద్యా రైజింగ్ స్టార్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com